




సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
బుధవారం 13 మే 2026


# సీమ వార్త గ్రాండ్ ఓపెనింగ్!

.... కేంద్ర ప్రభుత్వ అనుమతులతో గోరంటలో సీమ వార్త నూతన కార్యాలయం ప్రారంభం.

.... ప్రింటింగ్ యూనిట్ ఆఫీస్ ను ప్రారంభించిన సీమ వార్త.


.... వందలాదిగా తరలివచ్చి పూజలో పాల్గొని ఆశీస్సులు అందజేసిన రాజకీయ పార్టీ నేతలు.

..... ప్రారంభోత్సవంలో పాల్గొన్న... టిడిపి, జనసేన, బిజెపి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖుల తో పాటు స్థానిక ప్రజానీకం.







### గోరంట్ల మే 12 సీమ వార్త.

అతి తక్కువ కాలంలో ప్రజా అభిమానం పొంది ఇటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా మారి గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు అనునిత్య వార్తలను ప్రచురిస్తూ ప్రజాభిమానంతో దూసుకుపోతున్న సీమ వార్త దినపత్రిక నూతన ప్రింటింగ్ కార్యాలయాన్ని గోరంట్ల పట్టణంలో మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సీమ వార్త కార్యాలయ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప తో పాటు మండల తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, జనసేన బిజెపి పార్టీలతో పాటు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే ప్రజా సంఘాలు పలువురు అధికారులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని రాబోవు రోజుల్లో సీఎం వార్త దినపత్రిక మరియు ఈ వార్త న్యూస్ ఛానల్ దిన దిన అభివృద్ధి జరగాలని కోరుకున్నారు.











# GANAREL


























## మండలం లో వాడ వాడ ల ఘనంగా జరిగిన హనుమాన్ జయంతి వేడుకలు

- స్వామీ దర్శనం కు హనుమాన్ దేవాలయాలకు పోటెత్తిన భక్తాదులు....





**రొద్దం మే 11(సీమ వార్త)**

వైశాఖ మాసం బహుళ దశమి రోజు అనగా మంగళవారం జరిగిన శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా వాడ వాడల ఘనంగా జరుపుకొన్నారు. స్వామీ దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామికి షీరాభిషేకం, పాలాభి షేకం, నెయ్యి, తేనె ఇలా అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణాలను చేశారు అర్చకులు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాధాలు ను ఆలయ కమిటీ వారు అందజేశారు. అందులో భాగంగా చోలేమర్రి, నల్లూరు, రొద్దం, పెద్దమంతూర్, తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు అంగరంగ వైబోవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు, గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన రైలు సేవ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్ మే 12 సీమా వార్త**

గుంతకల్ డివిజన్ రైల్వే స్టేషన్‌లో నూతనంగా మంజూరైన గుంతకల్ -- మార్కాపురం మరియు గుంతకల్ -- కడప -- విశాఖపట్నం రెండు రైళ్లను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గుంతకల్ నుండి గుత్తి వరకు రైలు ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి గారు మాట్లాడుతూ, ఈ రైళ్ల మంజూరుకు కృషి చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి గారికి అధికారులకు,రాష్ట్ర ముఖ్యమంత్రి,చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కొత్త రైలు సేవల ద్వారా ప్రజలు సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడంతో పాటు, ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట శివుడు యాదవ్ గారు, జనసేన మణికంఠ గారు, రైల్వే అధికారులు మరియు కుటుంబ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కసాపురం క్షేత్రమునందు శ్రీ హనుమజ్జయంతి మహోత్సవములు - 2026

**గుంతకల్ మే 12 సీమా వార్త**



శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురం గ్రామము, గుంతకల్లు మండలం , అనంతపురం జిల్లా.మంగళవారము వైశాఖ బహుళ దశమి హనుమజ్జయంతి సందర్భంగా ఉదయం 7 గంటల 30 నిమిషాల నుండి పాత్ర కాల ఆరాధన , 9 గంటల నుండి దేవాలయం ముందు భాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద లక్ష పుష్పార్చన తదుపరి పూర్ణాహుతి , హారతి , తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం మరియు సాయంత్రం 5 - 30 నిమిషాల నుండి శ్రీ స్వామి వారికి ఒంటె వాహనంపై ప్రాకారోత్సవం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీ మేడేపల్లి విజయ రాజు గారు , అనువంశిక ధర్మకర్త శ్రీమతి కే సుగుణమ్మ గారు , ప్రధాన అర్చకులు శ్రీ కె రాఘవాచార్యులు ,వేద పండితులు ,అర్చకులు , అధికారులు ,సిబ్బంది, భక్తులు, గ్రామ ప్రజలు , పాల్గొన్నారు.

## నేడు ఆంజనేయజయంతి సందర్భంగా కురుక్షేత్ర నాటక ప్రదర్శన

**అమరాపురం మే 12 సిమవార్త :**



మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన తమ్మడేపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా సాంస్కృతికకార్యక్రమంలో భాగంగా కురుక్షేత్ర అనే పౌరాణిక నాటక ప్రదర్శన కళాకారులచే బుధవారం రాత్రి ఏర్పాటు చేసినట్లు యువ నాయకుడు డి. హనుమంతేగౌడ్ మరియు దేవాలయ కమిటీ గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కళను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ నాటక ప్రదర్శనలు స్థానికంగా ఉన్న కళాకారులు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా?

- నీట్ పరీక్ష నిర్వహణలో ఎన్ టి ఏ మరియు కేంద్ర ప్రభుత్వం వైఫల్యం
- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి

**ధర్మవరం రూరల్ మే 12 సీమవార్త :**



భారతదేశంలో వైద్య విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూసే పరీక్ష "నీట్. వైద్య విద్యలో ప్రవేశాలకు దేశవ్యాప్తంగా ఒకే పరీక్ష ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ, విద్యలో సమాన అవకాశాలు కల్పిస్తుందని అప్పట్లో ప్రచారం చేశారు అని, కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే, ఈ పరీక్ష విద్యార్థుల ప్రతిభను కొలిచే పారదర్శక వ్యవస్థగా కాకుండా, నిర్లక్ష్యం -- అవినీతి -- పేపర్ లీకులు -- వేదికగా మారిందనే విమర్శలుపెరుగుతున్నాయి అని యుటిఎఫ్ శెట్టిపి జయ చంద్రా రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ ,జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి ధర్మవరం పట్టణంలో యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేశారు. తదుపరి వారు మాట్లాడుతూ2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22.05 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. 551 నగరాల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు అని, ఇంత భారీ స్థాయిలో పరీక్ష నిర్వహించడం చిన్న విషయం కాదు కానీ, ఇంతటి కీలకమైన పరీక్ష నిర్వహణలోనూ పారదర్శకత, భద్రత, సమన్వయం లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అని తెలిపారు. 2024, 2025 సంవత్సరాల్లో నీట్ పరీక్షలకు సంబంధించిన పేపర్ లీక్ ఆరోపణలు, అక్రమాలు, పరీక్షా కేంద్రాల్లో అవ్యవస్థలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వార్తలు వెలువడ్డాయి అని,ఇప్పుడు 2026 పరీక్షపై ఏకంగా రద్దు చేయడం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూపిస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది కేవలం ఒక పరీక్షా నిర్వహణ వైఫల్యం కాదు,ఇది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం అని,కోట్లాది కుటుంబాల ఆశలపై దెబ్బ. ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదకర పరిణామం అని తెలిపారు.ప్రతి సంవత్సరం పేపర్ లీక్ ఆరోపణలే ఎందుకు?పరీక్షా వ్యవస్థలో భద్రత అత్యంత కీలకం. కానీ నీట్ విషయంలో ప్రతి సంవత్సరం పేపర్ లీక్ ఆరోపణలు రావడం సాధారణ విషయంగా మారిపోయిందనీ తెలిపారు.ఇప్పుడు 2026 పరీక్షల నేపథ్యంలోనూ నీట్ పరీక్షలు రద్దు చేయటంతో విద్యార్థులకు ఆత్మస్థైర్యం కోల్పోవడం, అలాగే మరల నీటి పరీక్షలు సిద్ధం కావాలంటే విద్యార్థులలో భయాందోళనకు గురి అవుతారు అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జరిగే నీటి పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం ఎంపీ పూర్తిగా వైఫల్యం చెందింది అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి పని స్పష్టం చేశారు.ఇది యాదృచ్ఛికం కాదు. పరీక్షా వ్యవస్థలో మూలపూర్వక లోపాలున్నాయని సూచిస్తోంది అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి దేశంలో అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్షను నిర్వహించే బాధ్యత ఎన్ టి ఏ దే నని,ఈ సంస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని తెలిపారు. అయితే ప్రతి సంవత్సరం సమస్యలు తలెత్తుతున్నా, వాటిని నివారించే దిశగా సరైన చర్యలు కనిపించడం లేదు అని ప్రభుత్వం పై మండిపడ్డారు.ఎందుకు పేపర్ లీకులు ఆగడం లేదు?ఎందుకు పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బలహీనంగా ఉంది?ఎందుకు బాధ్యులపై వేగవంతమైన శిక్షలు లేవు?ఎందుకు పారదర్శకతపై సందేహాలు కొనసాగుతున్నాయి?ఇవి కేవలం పరిపాలనా లోపాలు కాదు అని, ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని తెలిపారు. కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి భవిష్యత్తులో తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోధర్మవరం డివిజన్ యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, వెంకట కిషోర్, చంద్రశేఖర్, సురేష్ ,కృష్ణ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రతిభావంతులకు విమాన ప్రయాణం"

**లేపాక్షి సీమా వార్త మే12 :**



పదవ తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన లేపాక్షి మండలంలోని కొండూరు ఉన్నత పాఠశాల విద్యార్థి కే.నాని 574, చిలమత్తూరు ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.సుప్రజ 589 రేపటి రోజున హైదరా బాదు నుండి బెంగళూరుకు విమాన ప్రయాణం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే... లేపాక్షి మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శేషగిరి బాబు తమ పాఠశాలలో 550 పైన మార్కులు సాధించిన వారికి విమాన ప్రయాణం చేయిస్తా నని మాట ఇచ్చారు. ఆ ప్రకారమే రేపటి రోజున కే.నాని అనే విద్యార్థిని విమాన ప్రయాణం చేయిస్తు న్నారు. అదేవిధంగా శేషగిరి బాబు భార్య టిఎన్.మాధవి బయాలజీ సైన్స్ టీచర్, తను పనిచేసే చిలమత్తూరు ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థికి విమాన ప్రయాణం చేయిస్తా నని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం ఇరువురు భార్యా భర్తలు ఇద్దరు విద్యార్థులను రేపటి రోజున హైదరాబాద్ నుండి బెంగళూరు కి విమాన ప్రయాణం చేయిస్తూ మాట నిలుపుకున్నారు. ఇలా విద్యార్థులను ప్రోత్సహించడం చాలా హర్షించి దగ్గ విషయంగా ఇరు పాఠశాలల ఉపాధ్యా యులు పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు. తమ మాటను నిలబెట్టుకుంటూ విద్యార్థులకు మధురానుభూతిని మిగులుస్తున్నారు ఇరువురు భార్యా భర్తలు. వీరికి విద్యార్థులు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి, మంచి మార్కులు సాధించి, ఉపాధ్యాయుల మన్ననలు పొంది, విమాన ప్రయాణం చేయడం చాలా గొప్ప విషయం. విమాన ప్రయాణానికి, విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయులకు, విమాన ప్రయాణం చేస్తున్న శేషగిరి బాబు మాధవిలకు విద్యార్థులు హృదయ పూర్వకంగా ధన్య వాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కరోనా లో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి.

- గుంతకల్ రైల్వే స్టేషన్లో యుద్ధ ప్రాతిపదికన 24 భోగిలు నిలిపే ఫిట్ లైన్ ఏర్పాటు చేయాలి

**గుంతకల్ మే 12 సీమా వార్త**



గుంతకల్ కరోనాలో రద్దు చేసిన రైళ్లను వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం స్థానిక గుంతకల్ రైల్వే స్టేషన్లోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ డివిజన్లో సమస్యలపై ఎంపీ లక్ష్మీనారాయణ గారికి మరియు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా గారికి కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు, సిపిఐ పట్టణ కార్యదర్శి గౌస్ మాట్లాడుతూ రైల్వే ఫీడ్ లైన్ లో విజయవాడ, కాకినాడ, నరసాపూర్, మచిలీపట్నంలో ఉందని అన్నారు. గుంతకల్ డివిజన్లో కేవలం ఒక తిరుపతిలో మాత్రమే ఫిట్ లైన్ ఉందని గుంతకల్ స్టేషన్లో కూడా యుద్ధ ప్రతిపాదికన 24 భోగి నింపే విధంగా ఫిట్ లైన్లను ఏర్పాటు చేసి రైల్వే కోచ్ మెయింటెనెన్స్ డిపోను గుంతకల్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. గుంతకల్ రైల్వే స్టేషన్ మీదుగా ఈ క్రింది రైల్లోను ప్రయాణికులు సౌకర్యార్థం నడిపించాలని కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లను పగటిపూట ప్రయాణించే హుబ్లీ విజయవాడ మరియు యశ్వంత్పూర్ విజయవాడ అప్పట్లో కరోనా వల్ల క్యాన్సిచేశారు. 56501,56502,56503,56504 ను తిరిగి కొనసాగించాలని అన్నారు. యశ్వంత్ టాటా నగర్ ఎక్స్ప్రెస్ (18111/13) బైపాస్ లైన్ మీదగా పంపుతున్నారని వెంటనే పునరుద్ధరించి గుంతకల్ మీదు గా వచ్చిపోయే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బెంగళూరు అనంతపూర్ ట్రైన్ నెంబర్ 66560(2.00 గంటలకు చేరుకుంటుంది ఈ ట్రైన్ గుంతకల్ వరకు పొడిగించే ప్రయాణికుల సౌకర్యం వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని ఇదివరకు ఉన్న గుల్బర్గా గుంతకల్ ప్యాసింజర్ ను తిరిగి కొనసాగించాలని అన్నారు. కాచిగూడ కర్నూల్ తుంగభద్ర ఎక్స్ప్రెస్ 17023/17024 గుంతకల్ వరకు పొడిగించాలి నీ వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు, సిపిఐ పట్టణ కార్యదర్శి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ కమిటీ సభ్యులు దేవేంద్ర, సురేష్, దాసరి శీన, ఉమర్ భాష, పి ఆర్ గౌడ్, గడ్డం భాష తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై అవగాహన ర్యాలీ

**సోమందేపల్లి మే 12 సీమ వార్త**





మండల కేంద్రంలో పోక్సో చట్టంపై ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ వాల్మీకి సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు మరియు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొని, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా మైనర్ బాలిక యొక్క సమ్మతి చట్టపరంగా సమ్మతి కాదని చిన్నారులపై లైంగిక వేధింపులు తీవ్రమైన నేరమని ఇలాంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయని పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలియజేశారు.ర్యాలీ సందర్భంగా మహిళలు మరియు యువతులు "చిన్నారులను కాపాడుదాం "పోక్సో చట్టంపై అవగాహన పెంపొందిద్దాం "మహిళల భద్రత -- సమాజ బాధ్యత"అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగాఎస్.ఐ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... "పిల్లల భద్రత ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత. పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలిని" తెలిపారు.ప్రజలందరూ మహిళలు, చిన్నారుల రక్షణలో భాగస్వాములు కావాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేశారు.

సీమ వార్త తెలుగు దినపత్రిక

# వైభవంగా ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు





**- అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

అమరాపురం మే 12 సీమవార్త

మండల పరిధిలోని శ్రీ క్షేత్రం తమ్మడేపల్లి ఆంజనేయ స్వామి దేవాలయము నందు ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామునే గంగా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విగ్రహానికి అభిషేకం నిర్వహించి కమిటీ సభ్యులు హెచ్ రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులచే ఆకు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విశేష పూలతో అలంకరణ చేసి స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు స్వామివారికి హారతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అదేవిధంగా అన్నపూర్ణేశ్వరి దేవికి విశేష పూజలు నిర్వహించి హనుమంతయ్య గౌడ్ కుమారులు మరియు కుటుంబ సభ్యులచే విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తిని వెండి రథోత్సవం ద్వారా ప్రధాన వీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఊరేగింపు నిర్వహించారు. ఆంజనేయస్వామికి ఎలెరాంపురం పీఠాధిపతులు ట్రస్ట్ గౌరవాధ్యక్షులు డాక్టర్ హనుమంతనాథ స్వామీజీ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు డి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఈనాడు పాత్రికేయులు ఎన్ వి హనుమంతరాయ, కజంచి దొడ్డయ్య, ఉపాధ్యక్షులు దొడ్డజ్జ, దొడ్డన్న, మరియు ధర్మ దర్శకులు హెచ్ రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సమ్మె గోడల దొడ్డయ్య, గొంచి కార్ జిఎల్ ప్రకాష్,, సదానంద గౌడ్, దేవగానపల్లిమంజునాథ్, మంజు తదితరులు తెలిపారు. ఆంధ్ర కర్ణాటక ప్రాంతానికి చెందిన సుమారు 200 పైగా బసలెనారు గోత్రానికి చెందిన కులస్తులకు ఆంజనేయస్వామి కొంగుబంగారంగా కోరికలు తీర్చే మహిమానుతుడిగా ప్రసిద్ధిగాంచారు.

ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం డిపోత్సవం మరియు పూలరతోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లుపేర్కొన్నారు. భక్తాదులు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అదేవిధంగా సాంస్కృతికకార్యక్రమంలో భాగంగా కురుక్షేత్ర అనే పౌరాణిక నాటక ప్రదర్శన కళాకారులచే ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారుఈ కార్యక్రమంలోహనుమ జయంతి ఉత్సవ సమితి, మరియు వినాయక యువక సంఘం తమ్మడేపల్లి గ్రామస్తులు దేవాలయ ట్రస్ట్ కమిటీ, సభ్యులు పాల్గొన్నారు

## జమ్మానిపల్లి గ్రామం లో హనుమంత్ జయంతి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు

మడకశిర మే 12 సీమ వార్త



మండల పరిధిలోని గౌడనహళ్ళి గ్రామ పంచాయతీ జమ్మానిపల్లి గ్రామం లో మంగళవారం హనుమంత్ జయంతి సందర్భంగా గ్రామస్థులు ఆంజనేయ స్వామి ఆలయం లో స్వామి వారి ప్రతి మకు అభిషేకం చేసి ఆకు పూజ ప్రత్యేక పూజలు నిర్వహించిన అన్న దానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభ యాత్ర




సోమందేపల్లి మే 12 సీమ వార్త

మండల కేంద్రంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా శోభ యాత్ర వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, భజనల అనంతరం మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని స్వామి వారికి తమ ముక్కులు తీర్చుకున్నారు. సాయంకాలం హనుమాన్ శోభయాత్ర మారుతి నగర్, ధనలక్ష్మి రోడ్డు, మార్కెట్ రోడ్డు,ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప,పూజారి శంకర,పల్లె భాస్కర్,టీడీపీ పట్టణ అధ్యక్షులు వడ్డీ సూరి,బీజేపీ కన్వీనర్ మంజునాథ్,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,మాగేచెరువు మాజీ సర్పంచ్ రంగేపల్లి నరసింహులు, రంగేపల్లి నాగరాజు,తూముకుంట బాలు,నిమ్మకాయల ప్రసాద్, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, పూజారి శంకర, వడ్డే సూరి,వడ్డే శ్రీనివాసులు, వడ్డే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాగి మద్దతు ధర రూ 4, 886/- ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

మడకశిర మే 12 సీమ వార్త

రబీ సీజన్లో రాగి పంటను సాగు చేసిన రైతుల నుండి రాగులను కొనుగోలు చేయుటకు ప్రభుత్వము కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఒక ప్రకటనలో తెలిపారు. క్వింటా రాగులు రూ. 4,886/- మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతు సేవ కేంద్ర సిబ్బందిని కలిసి రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే రాగినీ కొనుగోలు చేయడం జరుగుతుందని దానిలోని బలంగానే మండలం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## యాడికి లో షార్ట్ సర్క్యూట్ వల్ల నిరాశ్రయులైన వారికి సహాయం

యాడికి మే 12 ( సీమ వార్త )



యాడికి మండల కేంద్రం అంకాలమ్మ వీధిలో ఆదివారం ఓ ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది అంకాలమ్మ వీధికి చెందిన నాగలక్ష్మి నరేష్ దంపతులు చిన్నపాటి రేకుల షెడ్ లో నివాసం ఉంటున్నారు ఆదివారం ఉదయం పనులకు వెళ్లారు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని వస్తువులన్నీ కాళీ బూడిదయ్యాయి రెక్కఆడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న కుటుంబం అనుకోకుండా ఉన్న ఇల్లు కాలిపోయి ఉన్న వస్తువులన్నీ ఖాళీ బూడిదకపోవడంతో ఏమి చేయలేని స్థితిలో కుటుంబం సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయంలో రాయల్ చెరువు లో లీలావతి వృద్ధాశ్రమం ఫౌండర్స్ పరిమి కృష్ణవేణి విక్రమ్ ఇల్లు కాలిపోయిన విషయం తెలుసుకున్న వీరు కుటుంబాన్ని ఏదో విధంగా తమ వంతు సాయంతో ఆదుకోవాలని కుటుంబం పోసిన కొరకు ఎదురుచూస్తున్న సమయంలో మేము ఉన్నామని భరోసా ఇస్తూ కుటుంబానికి సరిపడా నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది. మంచి మనసు చాటుకుని కుటుంబానికి అండగా నిలిచిన పరిమి కృష్ణవేణి విక్రమ్ వారికి నాగలక్ష్మి నరేష్ కృతజ్ఞతలు తెలిపారు

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ దంపతులు మరియు కుటుంబ సభ్యులు



యాడికి మే 12 (సీమ వార్త)

యాడికి మండలం చింత్రాయపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ శ్రీ హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ దంపతులు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు బొంబాయి ఉమాదేవి మరియు కుటుంబ సభ్యులు కుమారులు ఉపేంద్ర నాయుడు, కృష్ణ కళ్యాణ్ బాబు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం మరియు హోమంలో పాల్గొనడం జరిగింది. అలాగే పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు, ప్రజలకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మబ్బు సుదర్శన్ రెడ్డి, జక్కి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి , మధు సుధన్ రెడ్డి ,పేరం దేవేంద్ర రెడ్డి, పేరం వాసుదేవ రెడ్డి,కే. నాగరాజు,రాము,భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## వాయుపుత్ర హనుమంత... హిందువులకు నువ్వే బలవంతు.

....గోరంట్ల ఘనంగా హనుమ వాయుపుత్ర శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



గోరంట్ల మీ 12 సీమ వార్త.

గోరంట్ల పట్టణంలో మంగళవారం హిందువుల ఆధ్వర్యంలో గుమ్మయగారిపల్లి మారమ్మ దేవాలయం నుండి పూలేరు ఆంజనేయస్వామి దేవాలయం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది భారత్ మాతాకీ జై అంటూ జైశ్రీరామ్ జై హనుమాన్ రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అంటూ నినాదాలు నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హిందూ సోదరులు పాల్గొని విజయవంతం చేశారు

## అగాపే ఆశ్రమంలో ఇష పుట్టినరోజు వేడుక




యాడికి మే 12 (సీమ వార్త)

యాడికి మండలం కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో తాడిపత్రి పట్టణానికి చెందిన వేలూరి కృష్ణమూర్తి గారి మనవరాలు, వేలూరు దీప ,వేలూరి భరత్ గారి కుమార్తె ఇష 4వ జన్మదిన శుభ సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారి కుమార్తె ఇష కి మా నిండు ఆశీస్సులు అని పెద్దలందరూ చేతులెత్తి దీవించారు. మాకు భోజనం పెట్టినందుకు పాప తల్లిదండ్రులకు మా ధన్యవాదాలని ఫౌండర్ ప్రసాద్ తో పాటు ఆశ్రమ వాసులు కూడా తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పబ్బిలేటి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే టిడిపి కార్యకర్తల సమావేశం...



గాండ్లపెంట, మే 12 సీమ వార్త....

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు చెందిన మండల స్థాయి నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ముందుగా గ్రామ పంచాయతీల వారీగా గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలు చెప్పిన సమస్యలను మినిట్స్ లో నమోదు చేశారు. ముఖ్యంగా మండలంలో జరిగినటువంటి అభివృద్ధి పనులు, ఇంకా జరగాల్సిన పనులపై మండల కన్వీనర్ గ్రామస్థాయి నాయకులతో చర్చించారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ కొండయ్య, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరమనాయుడు, నాయకులు సిద్ధారెడ్డి, ఆనంద్, అక్రం భాష, సికిందర్, కృష్ణ నాయక్, దాసిరెడ్డి, ఆంజనేయులు, రెడ్డి నాయక్, రియాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల పంచాయితీ నిధులతో.... సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.

.... మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా పనులు ప్రారంభం.

గోరంట్ల మే 12 సీమ వార్త.



గోరంట్ల మేజర్ పంచాయతీ బాయ్స్ హైస్కూల్ పక్కన పంచాయతీ గ్రాంట్ నిధులు అంచనా వ్యయం 5 లక్షలు మరియు రామచంద్రారెడ్డి కాలనీ చింతా రామచంద్రారెడ్డి ఇంటి దగ్గర పంచాయతీ గ్రాంట్ నిధులు అంచనా వ్యయం 5 లక్షలు భూమిపూజ కార్యక్రమం గుత్తాబాలకృష్ణచౌదరి టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర హస్తకలల డైరెక్టర్ సోమశేఖర్ టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువుచంద్ర, 5మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్, లిగోరంట్ల టౌన్ కమిటీ సభ్యులు నాగేనాయక్, కూరమాల జయరాం, గిరిధర్ గౌడ్ , అజముతుల్లా, నిమ్మలశ్రీధర్, ఎస్సీ ఎస్టీ మానేటిరింగ్ కమిటీ సభ్యులు ఉమశంకర్,మార్కెట్ యార్డ్స్ డైరెక్టర్స్ శ్రీనివాసులు అమరనాథ్ రవీంద్రనాయక్,మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, చింతా రామచంద్రారెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, హసేన్ ఖాన్, నూర్ మహమ్మద్, కురబ మల్లిఖార్జున,ప్రతాప్ నాయుడు, సోమశేఖర్, నరసింహులు, శీను,వృసభ గంగాధర్, శ్రీశైలం శ్రీనివాసులు నాయకులు పాల్గొన్నారు

## డిపోలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిపో మేనేజర్ కు వినతి

మడకశిర మే 12 సీమ వార్త



పట్టణంలోని ఆర్టీసీ డిపో లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డిపో మేనేజర్ కి ఆర్టీసీ కార్మికులు గురించి పత్రం సమర్పించడం జరిగింది.

**ఎన్ ఎం యు ఏ డిపో కమిటీ**

నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఇంతవరకు అనేకసార్లు డిపోలో నెలకొన్న సమస్యలపై మెమోరాండం లు ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మరో మారు డిఎం కి డిపో సమస్యల పరిష్కారం కొరకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా డిఎం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో 14 ,15, తేదీలలో ఎర్రబ్యాడ్జ్ ధరించి నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ కరియప్ప ,తో పాటు రీజనల్ ఉపాధ్యక్షులు రామకృష్ణ , డిపో చైర్మన్ ముద్దప్ప, ట్రెజరర్ బీఎస్ నాయక్ , యూనియన్ నాయకులు అజీజ, సకల సాబ్, అబ్బాస్ , పాల్గొని డిఎం ధర్మ కీర్తికి మెమోరాండం సమర్పించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి.

పెనుకొండ మే12 సీమవార్త.



మండలంలోని ఇస్లాపురంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి హరి ఆధ్వర్యంలో వేద పండితులు ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి ఆకు పూజ, పూలహారాలతో స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం స్వామివారికి టెంకాయలు సమర్పించి ప్రసాదాలు స్వామి వారికి సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఇస్లాపురం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి పునీతులయ్యారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మడకశిర మే 12 సీమ వార్త



హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని మారుతి నగర్ లోని హనుమాన్ టెంపుల్ నందు కుటుంబ సమేతంగాపూజా కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి వీరిని అర్చకులు సాదరంగా స్వాగతించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించడం జరిగింది. అలాగే దేవాలయం కొరకు ఎల్ఈడి లైట్స్ డొనేట్ చేసిన నాగభూషణ్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోపి పట్టణ కార్యదర్శి రఘు, సోషల్ మీడియా కన్వీనర్ నాగేష్ ,ఇతర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# నీట్ పరీక్షా లీకేజ్ కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

- ఎన్ గోవిందు నాయక్ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు

గుంతకల్ మే 12 సీమా వార్త

గుంతకల్ దేశవ్యాప్తంగా మే 4వ తేదీన జరిగినటువంటి నీట్ ప్రవేశ పరీక్షలలో 20 లక్షలకు పైగా రాశారు ఈరోజు పేపర్ లీకేజ్ జరిగిందని పరీక్షను రద్దు చేయడం జరిగింది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎన్ గోవిందు నాయక్..ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందనీ, దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు పైగా ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యను పూర్తి చేసుకొని నీట్ ప్రవేశ పరీక్ష కు ప్రిపేర్ అయ్యి పరీక్ష రాస్తే ఇప్పుడు పరీక్ష పేపర్ లీకేజ్ అయిందని నీటి పరీక్షను రద్దు చేయడం జరిగిందనీ ధ్వజమెత్తారు.. నీట్ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు అప్లై చేసుకుని చాలా రోజుల నుంచి ప్రిపేర్ అయ్యి వివిధ జిల్లాల నుంచి వివిధ జిల్లాలకు పోయి పరీక్ష రాస్తే ఈరోజు పేపర్ లీకేజ్ అయిందని రద్దు చేసి, విద్యార్థుల సమయాన్ని కేంద్ర ప్రభుత్వం వృధా చేయడమే కాకుండా వాళ్ళ ఆశలను పోయే విధంగా చేసిందని ఆయన మండిపడ్డారు. గత సంవత్సరం కూడా ఇదే తరహాలో హర్యానా బీహార్ రాష్ట్రాలలో నీట్ పరీక్ష పేపర్ ను 30 లక్షల నుంచి 50 లక్షల రూపాయల వరకు అమ్ముకొని లీకేజ్ చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ సంవత్సరం కూడా అదే తరహాలోనే డబ్బులకు నీట్ పేపర్ ను అమ్ముతున్నారని, చాలామంది విద్యార్థులు బాగా చదువుకొని నీట్ ప్రవేశ పరీక్షలో సీటు కొట్టాలన్న ఆశతో పరీక్ష రాస్తే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేపర్ ను లీకేజ్ చేయడం జరిగిందనీ, దానివల్ల విద్యార్థుల జీవితాలు తీవ్రంగా నష్టపోతాయని కేంద్ర ప్రభుత్వం పై ఆయన ధ్వజమెత్తారు. ఏ న్ టిఏ ఏజెన్సీ ద్వారా నీటి ప్రవేశ పరీక్షను కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తోంది. కొన్ని సంవత్సరాలలోనే రెండుసార్లు లీకేజ్ కావడం కేంద్ర ప్రభుత్వం నీట్ ప్రవేశ పరీక్ష పైన ఎంత శ్రద్ధ చూపిస్తుందో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి నీట్ ప్రవేశ పరీక్ష లీకేజ్ ఘటన రెండవసారి జరగడం దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో ఏ రాష్ట్రాలకు సంబంధించి ఆ రాష్ట్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు. ఆ సందర్భంలో ఎప్పుడూ కూడా నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పేపరు లీకేజ్ కాలేదు కానీ కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నీ ప్రవేశ పరీక్షను డబ్బులకు అమ్ముకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కేంద్ర విద్యా శాఖ నిర్లక్ష్యం వల్లనే ఇలా ఈ సంవత్సరం కూడా పేపర్ లీకేజ్ కావడం జరిగిందని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్టిఏ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



# విద్యార్థులకు,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి

- నారా లోకేష్ గారు విద్యారంగ సమస్యలను పరిష్కరించండి
- రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 10,700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయండి
- రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి
- ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి
- విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్

ధర్మవరం రూరల్ మే 12 సీమవార్త :

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు అనంతరం విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరం పాటు కాల వ్యవధి నడుస్తున్నప్పటికీ యువగళం పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైనది రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు దాదాపుగా 10,700 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి చదువుకున్నటువంటి విద్యార్థులు చదువును పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు ఆ యొక్క కళాశాలలోనే నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మరొకవైపు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన నిరుద్యోగ భృతి లేక వందల సంఖ్యలో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొని ఉన్నది అదేవిధంగా ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా, పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య, పిఆర్ఎస్ వై ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, పి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మొండి నందకిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# గుడి ముందర ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.. గ్రామస్తుల ఆందోళన

- శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద కరెంటు పోల్స్ తొలగించాలని డిమాండ్
- ఉత్సవాల సమయంలో భక్తులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఎస్సీ కాలనీ వాసుల ఆవేదన
- లైన్‌మెన్‌కు పలుమార్లు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు
- తక్షణమే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని విద్యుత్ శాఖకు విజ్ఞప్తి

ధర్మవరం రూరల్ మే 12 సీమవార్త :

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండల రూరల్ పరిధిలోని సుబ్బారావుపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ముందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, కరెంటు పోల్స్ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు గంగప్ప మీడియాతో మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గుడి ముందు ఉన్న కంపచెట్లను తొలగించి పరిశుభ్రంగా ఉంచామని చెప్పారు. అయితే రెండు రోజుల క్రితం లైన్‌మెన్ కేశవ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం కరెంటు పోల్స్ నాటుతామని తెలిపారని అన్నారు. గుడి ముందు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయవద్దని, ఇప్పటికే ఉన్న పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా తొలగించాలని కోరినా వినిపించుకోలేదని ఆరోపించారు. ప్రతి సంవత్సరం ఆలయంలో అనేక ఉత్సవాలు, ప్రత్యేక పూజలు జరుగుతాయని గుడి కమిటీ సభ్యులు వివరించినా, "ఇక్కడే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తాం" అంటూ లైన్‌మెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు ఏఈ, డీఈ అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లినా స్పందించలేదని తెలిపారు. ఆలయం ముందు ఖాళీ ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్ల భక్తులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. వెంటనే అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్, కరెంటు పోల్స్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ, అవసరమైతే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని గ్రామస్తులు తెలిపారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర మే 12 సీమ వార్త

నియోజకవర్గ పరిధిలోని ఆ గల్లి మండలం మధుడిలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి హాజరయ్యారు. వివరాలకు వెళితే వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ ఎం తిప్పేస్వామి . మంగళవారం నియోజకవర్గం పరిధిలోని అగళి మండలం మధు డి గ్రామంలో వైయస్సార్ పార్టీ కురుబ స్టేట్ డైరెక్టర్ చంద్రప్ప తల్లి గత కొన్ని రోజుల క్రితం స్వర్గీయులైనారు. ఆ రోజు మాజీ ఎమ్మెల్యే అందుబాటులో లేకపోగా రాలేక పోయాను. మంగళ వారం వైకుంఠ సమారాధన కార్యక్రమం తెలియగానే కార్యక్రమం లో పాల్గొని కుటుంబాన్ని ఓదార్చిన డాక్టర్ ఎం తిప్పేస్వామి . మాజీ ఎమ్మెల్యే తో పాటు మడకశిర పట్టణ కౌన్సిలర్ అంజన్ ,కోఆప్షన్ మెంబర్ సైపుల్ల, సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి, రంగనాథప్ప, ఇతరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ రాయితీపై రైతులకు వ్యవసాయ యంత్రాలు

టి సుండుపల్లె మే12 సీమ వార్త

మండలంలోని సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం వ్యవసాయ యంత్రాలు, పరికరాల కొనుగోలుకు రాయితీ కల్పిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. మండలానికి మొత్తం రూ.10 లక్షల 86 వేల సబ్సిడీ మంజూరైనట్లు వెల్లడించారు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు 50 శాతం సబ్సిడీ, ఐదు ఎకరాల పైబడిన రైతులకు 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు రైతు సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ ఉచిత యోగ సమ్మర్ క్యాంపునకు విశేష స్పందన

యోగ మాస్టర్ సాకే ఈశ్వరయ్య

ధర్మవరం రూరల్ మే 12 సీమవార్త :

పట్టణంలోని సాంస్కృతిక మండలి లో, యశోద కిడ్స్ స్కూల్లో, శివానగర్ లోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉచిత యోగ సమ్మర్ క్యాంపునకు విశేష స్పందన రావడం జరుగుతుందని యోగ మాస్టర్ ఈశ్వరయ్య, సాయి ప్రసాద్, డి రామన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈ ఉచిత యోగ సమ్మర్ క్యాంప్ ఉంటుందని, శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం చే సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మొట్టమొదటిసారిగా ధర్మవరంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుండి ఆరున్నర గంటల వరకు ఈ తరగతిలో ఉంటాయని తెలిపారు. మొత్తం మూడు కేంద్రాలలో 155 మంది ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ప్రాణావాయువు, యోగాసనాలు, సూర్య నమస్కారాలు శిక్షణలో భాగంగా నేర్పించడం జరుగుతుందన్నారు. కుటుంబ బంధాలు, నైతిక విలువలు, కుటుంబ విలువలు సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్ కార్యదర్శి సోలి గాల్ల వెంకటేశుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు కృషి చేయాలి.

- ఎంఈఓ గోపాల్ నాయక్

ధర్మవరం రూరల్ మే 12 సీమవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ కృషి ఎంతో అవసరం అని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ కార్యాలయంలో సిఆర్పి లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను అప్పటికప్పుడే ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు కల్పించి ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా హైస్కూల్ హెడ్మాస్టర్లు తమ పరిధిలోని ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ లతో చర్చించి ఆరవ తరగతి, 8వ తరగతి ప్రవేశాలలో కల్పించాలని తెలిపారు. తదుపరి పదవ తరగతి ఫెయిల్ అయిన వారందరికీ కూడా మే 24వ తేదీ వరకు ఆదనపు తరగతులు నిర్వహించి వారు ఉత్తీర్ణత చెందేలా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు కృషి చేయాలని తెలిపారు. తదుపరి లీప్ యాప్ లో నమోదు చేయాలన్నారు. పదవ తరగతి రూరల్ పరిధిలో 51 మంది, అర్బన్ పరిధిలో 283 మంది కలసి 334 మంది ఫెయిల్ కావడం జరిగిందని తెలిపారు. ఆయా విషయ ఆచార్యులు ప్రత్యేక శ్రద్ధను కనపరిచి తమ సబ్జెక్టుల్లో ఫెయిల్ అయిన వారికి అత్యున్నత బోధన ఇచ్చి ఉత్తీర్ణత చెందేలా కృషి చేయాలని తెలిపారు. హెడ్మాస్టర్ల పర్యవేక్షణ తప్పనిసరి అని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలు లలో ఐదు సంవత్సరాలు నిండిన 695 మంది విద్యార్థులు ఉన్నారని వీరందరినీ తప్పక అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్ల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు వరలక్ష్మి, లక్ష్మీ నరసమ్మ, శివా, ఆనంద్, నిర్మల, వరాలు, దిల్దార్, వేమ నారాయణ పాల్గొన్నారు.



## కాలం చెల్లిన బస్సు లతో ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు

రొద్దం మే 12(సీమ వార్త)

రొద్దం మండల కేంద్రానికి హిందూపురం నుండి రెండు సర్వీసులు మాత్రం నడుస్తున్నాయి. ఒకటి హిందూపురం డిపో ధి ఒక బస్సు, మరొకటి పెనుకొండ డిపో ధి ఒక బస్సు. కానీ కలెక్షన్ మాత్రం లాబాల్లోనే ఉన్నట్లు సమాచారం. అయితే ఆ రూటుకు మాత్రం కాలం చెల్లిన బస్సు లను వేసి నడుపుతున్నారు ఎపియస్ ఆర్టీసీ అధికారులు. అయితే అవి ఎక్కడ బడితే అక్కడ మరమ్మతుకు నోచుకోని నిలబడి పోవడముతో ప్రయాణీ కులు మాత్రం భోజనము లేక త్రాగడానికి నీళ్లులేక తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నట్లు ప్రయాణీకులు అంటున్నారు. అవి సమయానికి రాక పోవడముతో అందులో ప్రయానిస్తున్న గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్దులు యొక్క సమస్య మాటల్లో చెప్పలేము అని తోటి ప్రయాణీ కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి ఆదాయము వస్తున్న కూడా ఆర్టీసీ అధికారులు మంచి బస్సు లను వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి ఒక్కరినోటా విమర్శలు వినిపిస్తున్నాయి. మరి ఇప్పటి కయినా మంత్రి గారు అయినా స్పందించి అదనంగా మరో రెండు బస్సు లను వేసి ప్రయానీకుల యొక్క సమస్య పరిష్కరించాలని ప్రయానీకులు కోరుతున్నారు.

